JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
... రఘు తిరుపతి రెడ్డి
మేడ్చ... ...గిరి | ఆదివారం 04-01-2026
Med... ...giri | Sunday 04-01-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabher...
సంపుటి : 02 | సంచిక : 219
పేజీలు : 8 | వెల : 5
...2 | Issue 219 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# ఈ నెలలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

- రాష్ట్ర ఎన్నికల సంఘం సర్కార్ ఏర్పాట్లపై సన్నద్ధం
- వచ్చే నెల 3వ తేదీ నుంచి సీఎం జిల్లాల పర్యటన
- ఎలక్షన్ క్యాంపెయిన్ చేయనున్న రేవంత్ రెడ్డి
- పార్టీ సింబల్ పై ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్
- త్వరలో పీసీసీ మీటింగ్ జిల్లా, నియోజకవర్గ ఇన్ ఛార్జీల నియామకం

జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రంలో మరోసారి ఎన్ని కల నగారా మోగ నుంది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియగా..ఇక మున్సిపల్ ఎలక్షన్ రంగం సిద్ధమైంది. సంక్రాంతి తర్వాతే ఎప్పుడైనా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని సమా చారం. అందుకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఎన్నికల సంఘం కసరత్తు వేగం చేసింది. మున్సి పల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేయ నున్నారు. గతంలో మున్సిపాలిటీ ఎలక్షన్ ముఖ్యమం త్రులు ప్రచారం చేసిన చరిత్ర ఉండటంతో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఫిబ్ర వరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిలో భాగంగా పాల మూరు జిల్లా నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా జడ్చర్లలో ప్రచారం ప్రారంభిస్తారు. అక్కడ జరిగే బహిరంగ సభలో మాట్లా డుతారు. అలాగే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు,ఏడు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించ నున్నారని సమాచారం. ఇందుకోసం ప్రాథమిక కసరత్తు కూడా ప్రారంభించారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకోవ డంతో పార్టీ గుర్తుపైన జరిగే ఎన్నికలు కావడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అలర్ట్ అయ్యారు. ఇప్పటికే సర్పంచ్ఎన్ని కల్లో తక్కువ సీట్లు రావడం, పోటాపో టిగా సీట్లు రావడం ఇలాంటి ఎమ్మెల్యే లందరు తమ నియోజకవర్గంలోని పాలిటి ఎన్నికలపై దృష్టి పెట్టారు. అభ్యర్థుల ఎంపిక, ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అయితే ఎవరు బలమైన అభ్యర్థి అవుతారు.వాటిల్లో లెక్కలు వేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా ఇండిపెండెంట్ గా జరగడంతో ఏదో ఒకటి చెప్పి తప్పిం చుకున్నా. మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి అస్కారం లేదు. దీంతో ఎలాగైనా అత్యధిక వార్డులను గెలవా లని లక్ష్యంగా పెట్టుకొని అధికార కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేలు లక్ష్యంగా పెట్టుకున్నారు. సర్పంచ్ ఎన్నికలు, ఇప్పుడు జరిగే మున్సి పాలిటిల్లో రెండింటి లోనూ తక్కువ సీట్లు వస్తే ఎమ్మెల్యేలపై మరింత కఠినంగా

...మిగతాది 2 లో

# నా ఆలోచన ఒక్కటే..

## ఈ తెలంగాణ ప్రజలకు మేలు చేయాలి



2 లో

"స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఆవేశంగా చెప్పినా, కోపంగా చెప్పినా, బాధతో చెప్పినా, అర్థమయ్యేట్టు చెప్పినా, అర్థం చేసుకుని చెప్పినా, నా ఆలోచన ఒక్కటే.. ఈ తెలంగాణ ప్రజలకు మేలు చేయాలి. చిన్న వయసులోనే దేవుడు నాకొక గొప్ప అవకాశం ఇచ్చాడు. ఎంతో మంది సీనియర్లు ఉన్నా దేవుడు నాకీ అవకాశమిచ్చిండు.

ఆశామాషీ విషయం కాదు. ఇదొక గొప్ప బాధ్యత. దీన్ని దేవుడిచ్చిన బాధ్యతగా భావిస్తున్నా. ఈ కుర్చీలో ఉన్నంత కాలం తెలంగాణకు నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను. నా బాధ్యతగా భావించి తెలంగాణ ప్రజలకు చెబుతున్నా. ఇది దేవుడి మీద ఆన. ఈ కుర్చీలో కూర్చున్నంత వరకు తెలంగాణ హక్కులకు భంగం కలగనివ్వను.." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ఉద్వేగంగా చెప్పారు.

జయభేరి, హైదరాబాద్ :

'నీళ్లు - నిజాలు' అన్న అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చపై ముఖ్యమంత్రి సవివరమైన సమాధానం ఇచ్చారు. కృష్ణా జలాలు, రాష్ట్రాల మధ్య కేటాయింపులు, జల వివాదాలు, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు, విపక్ష విమర్శల వంటి అన్ని అంశాలపైనా స్పష్టమైన సమగ్రమైన సమాచారాన్ని సభకు తెలియజేశారు. ప్రతి సందర్భంలోనూ సంబంధించిన పత్రాలను సభ ముందుంచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలంగాణలో ప్రారంభమైన ప్రాజెక్టుల వివరాలను అందించారు. వాటి ఆధారంగానైనా గతం ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కుల కోసం ప్రయత్నించలేదని ఎత్తిచూపారు. ప్రాజెక్టులను పట్టించుకోలేదని చెప్పారు. చర్చపై సమాధానమిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ హక్కులకు నష్టం కలిగించే ఏ చిన్న తప్పు కూడా చేయనని దేవుడిపై ప్రమాణం చేశారు. నీళ్లు, నిధులు, అభివృద్ధి విషయంలో సమిష్టిగా పనిచేస్తామని చెప్పారు.

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు




- 2025-26 ఆర్థిక సంవత్సరంలో గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది
- రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం
- రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదు

జయభేరి, హైదరాబాద్, జనవరి 3 :

తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025,26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా

...మిగతాది 2 లో

# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి పవన్ కళ్యాణ్ ఇలవేల్పు



2 లో

- కొండగట్టులో రూ.5.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమిపూజ
- దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది
- పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం
- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




2 లో

# కేటీఆర్ ను కాదని..

- శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావు
- తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం
- శాసనమండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్, జనవరి 3:

తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

# ఎవరూ శంకించాల్సిన అవసరం లేదు

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## నా ఆలోచన ఒక్కటే..

“నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాత పార్టీ. ఆ తర్వాత నాయకుడు. సీఎం కుర్చీలో ఉండి తెలంగాణకు అన్యాయం చేసేలా ప్రవర్తించను. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర నాది. ఆ ప్రాజెక్టు పనులను ఆపితేనే చర్చలకు వస్తామని చెప్పిన చరిత్ర మాది. ఆ ప్రాజెక్టు పనులు ఆపారో లేదో నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చు. చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. చీమునెత్తురున్న వారు తెలంగాణ నీటిని ఆంధ్రాకు తాకట్టు పెడతారా?. తెలంగాణ హక్కులను ఎవరు భంగం కలిగించినా నిటారుగా నిలబడి కొట్లాడుతా. పాలమూరు కట్టి తీరుతామని కంకణం కట్టుకుని బయలుదేరితే విమర్శలు చేస్తారా..” అంటూ ప్రశ్నించారు. “పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు మొదటి దశలో 45 టీఎంసీలు, రెండో దశలో మరో 45 టీఎంసీలతో పూర్తి చేయాలని కంకణం కట్టున్నాం. మొదటి విడత 45 టీఎంసీలకు అనుమతి ఇవ్వాలని ప్రధానమంత్రిని కోరాం. ఈలోగా కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ నుంచి నీటి కేటాయింపులు సాధించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ ప్రాజెక్టుల సమస్యల పరిష్కారం కోసం సైనికుల్లా నిరంతరం పనిచేస్తున్నాం..” అని చెప్పారు.

## తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025, 26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 202425 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు. ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్, దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

వ్యవహరించాలని, రాబోయే ఎన్నికల్లో వారికి ఎమ్మెల్యే టిక్కెట్టు కట్ చేయడంపై ఈ ఎన్నికల ద్వారా కొంత వరకు ఒక అంచనాకు రావచ్చని విశ్లేషిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రెండింటిలోనూ విజయం సాధించలేకపోయారు కాబట్టి ఆ నియో జకవర్గాల్లో ప్రత్యామ్నాయ నాయకత్వం గురించి ఆలోచించాలనే ఒక నిర్ణయానికి వచ్చారు. పట్టణ ప్రాంతాల్లో గెలవడానికి బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నుంచి చేరి కలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారు. అధికార పార్టీలోకి రావాలని, తాము అన్ని చూసుకుంటామంటూ వారికి భరోసా కల్పిస్తూ పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ నుంచి చేరికలు ప్రో త్సహిం చడం ద్వారా ఆ పార్టీని ఖాళీ చేయడం పార్టీలో మిగిలిన వారి ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని, బలమైన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వారే ఉంటే గెలుపు సులువు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ నెల 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభంకానుంది. నాలుగు రోజుల పాటు జాతర ఉండనుంది. అయితే ఈ జాతరకు ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, జాతర ఉన్నా.. ముందుకు వెళ్లే చాన్స్ ఉందని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈనెల 10వ తేదీ వరకు వార్డుల వారిగా ఓటరు జాబితా ఖరారు కానుంది. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నారు. ఆలోగానే డెడికేటెడ్ కమిషన్ నివేదిక తెప్పించుకొని కేబినెట్ ఆమోదించనుంది. ఆ తర్వాత మేయర్, చైర్మన్ల రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. జిల్లా కలెక్టర్లు వార్డుల రిజర్వేషన్లు ఓకే చేసి ఆ జాబితాను ఎన్నికల సంఘానికి అందిస్తారు. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది.

**ఇన్ ఛార్జి మంత్రులదే బాధ్యత:**

మున్సిపల్ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెల వడంలో భాగంగా గెలుపు బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి ఇన్ ఛార్జీల మంత్రులకు అప్పగించారు.ఈ విషయాన్ని ఇప్పటికే ఆయన మంత్రులతో జరిగిన సమా వేశంలో ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల ఇన్ ఛార్జీ మంత్రులు అసెంబ్లీ సమావేశాల తర్వాత ఎమ్మె ల్యేలతో సమావేశాలు నిర్వహించాలని సూచనలు చేశారు.ఎమ్మెల్యేల సమా వేశంలో స్పష్టమైన లక్ష్యాలు ఇవ్వనున్నారు.చేరికలు, స్థానికంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధి పనులు,ఇంకా ఏమైనా పెండింగ్ పనులు,ఇందిరమ్మ ఇళ్లు తదితర వాటి గురించి స్పష్టత ఇవ్వ నున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత మున్సిపాలిటీల్లో ప్రారంభోత్సవాలు,శంకు స్థాపనలు చేయనున్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలుకానుంది.

## కేటీఆర్ ను కాదని..

శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరఫున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు.తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావును డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్‌రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్‌రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్‌రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్‌రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

# ఎవరూ శంకించాల్సిన అవసరం లేదు

**తెలంగాణ నీటి హక్కులకు భంగం కలగకుండా వ్యూహాత్మకంగా కొట్లాడి ఒక స్పష్టమైన ఎత్తుగడ ప్రకారం ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రైతులు, నీటి హక్కులు, ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో మా చిత్తశుద్ధి, నిజాయితీ, నిబద్ధతను ఎవరూ శంకించాల్సిన అవసరం లేదని అన్నారు.**

జయభేరి, హైదరాబాద్ :



పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తొలి విడతగా 45 టీఎంసీలు, రెండో విడతగా 45 టీఎంసీలు అనుమతించాల్సిందేనని, లేదంటే జూరాల నుంచి నేరుగా నీటి తరలిస్తామని హెచ్చరించారు. ఏ సమస్యకైనా చర్చల ద్వారా పరిష్కారం సాధించవచ్చని, వివాదాలపై పక్క రాష్ట్రంతో చర్చల ద్వారా వివిధ హోదాల్లో కమిటీలను వేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. నీళ్లు - నిజాలు అన్న అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చకు ముఖ్యమంత్రి వివరంగా సమాధానమిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి మొత్తం 490 టీఎంసీల నీటి వినియోగానికి సంబంధించిన 24 ప్రాజెక్టులు మంజూరైన వివరాలను గణాంకాలతో సహా వివరించారు. కృష్ణా జలాల్లో 490 టీఎంసీల నీరు తెలంగాణ హక్కు. 2005 నుంచి 2014 నాటికే కృష్ణా బేసిన్‌లో అనేక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్ల పాటు పరిపాలించిన నాయకులు తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు 490 టీఎంసీలు కేటాయిస్తే.. 299 టీఎంసీలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అంగీకరించారని చెప్పారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని అడిగానని చెబుతున్న విషయం కూడా వాస్తవం కాదన్నారు. రాష్ట్ర ఖర్చుతోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు.

“కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశానికి రెండు సార్లు కేసీఆర్ వెళ్లారు. కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించారు. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకు దీనికే కట్టుబడి ఉంటామని సంతకం పెట్టారు. ఎప్పుడైతే ఆ వెసులుబాటు ఇచ్చారో దాన్ని ఆంధ్రప్రదేశ్ అవకాశంగా వినియోగించుకుంది. నిజానికి గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు 2016 లోనే పునాది పడింది. గోదావరిలో మిగులు జలాలున్నాయని, వాడుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సమావేశంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. ఆ తప్పిదాన్ని సవరించుకోవడానికి 2020 లో బంగారం లాంటి అవకాశం వచ్చినా కేసీఆర్ ఎందుకనో ఉపయోగించుకోలేదు.

అంతర్జాతీయ జల వివాదాల పరిష్కారం మేరకు, పరీవాహక ప్రాంతానికి ముందు నీళ్లివ్వాలి. పరీవాహక ప్రాంతాన్ని పరిగణలోకి తీసుకుంటే తెలంగాణలో 71 శాతం ఉంది. 811 టీఎంసీల్లో తెలంగాణకు 555 టీఎంసీలు రావాలి. 1005 టీఎంసీల నీటి లభ్యత ఉందని ట్రిబ్యునల్ ప్రాతిపదికన తీసుకుంటే తెలంగాణకు 763 టీఎంసీలు రావాలి. ఈ లెక్కల మేరకు ప్రభుత్వం కొట్లాడుతుంటే ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తూ అపోహలు సృష్టిస్తున్నారు. 2014 వరకు రాయలసీమకు 4.47 టీఎంసీల నీటిని తరలిస్తుండగా, 2014 తర్వాత నుంచి 13.12 టీఎంసీలు తరలిస్తున్నారంటే ఇది గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందించిన బహుమానం.

PRLIS సోర్సును జూరాల నుంచి శ్రీశైలంకు మార్చాలని ఎవరూ చెప్పలేదు. 3 లిఫ్టులు, 22 పంపులతో పూర్తి చేయాల్సిన దాన్ని శ్రీశైలంకు మార్చి లిఫ్టుల సంఖ్యను 5 కు, పంపులను 37 కు పెంచారు. జూరాల నుంచి సోర్సుగా ప్రారంభిస్తే ప్రతి దశలోనూ నీటి పారుదల ప్రాంతాన్ని స్పష్టంగా నిర్దేశించారు. కానీ శ్రీశైలం నుంచి సోర్సుగా ఎంపిక చేసిన పథకంలో 19 పంపుల వరకూ నీటి వాడకం నిల్. పైగా 2022 వరకు ప్రాజెక్టుకు డీపీఆర్ తయారు చేయలేదు. 55,800 కోట్లకు అంచనాలను పెంచారు. 32,200 కోట్లతో ప్రారంభమైన పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇప్పుడు కట్టాలంటే 1 లక్ష కోట్లకు చేరుకునే పరిస్థితి. ఏడు సంవత్సరాల పాటు ఎలాంటి అంచనాలు లేకుండానే కాంట్రాక్టర్లకు 20 వేల కోట్లు ఖర్చు చేశారు. జూరాల నుంచి శ్రీశైలంకు సోర్సును మార్చినా అది సాగునీటి ప్రాజెక్టు కాదని, కేవలం 7.15 టీఎంసీల తాగునీటి ప్రాజెక్టు మాత్రమేనని ఎన్జీటీ, సుప్రీంకోర్టుల్లో అఫిడవిట్ దాఖలు చేశారు. పంపులకు, లిఫ్టులకు బిల్లుకు చెల్లించాలన్న ఆలోచనతో తాగునీటి కోసం అలా చేశారు. 12.5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తానని.. రూ. 55 వేల కోట్ల అంచనాలు చూపించి.. చివరకు అది సాగునీటి ప్రాజెక్టే కాదు. తాగునీటి ప్రాజెక్టని పేర్కొన్నారు. పైగా 45 టీఎంసీలకు ఎలా ఒప్పుకున్నారని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. 70 టీఎంసీలకు గాను జూరాల వద్ద ప్రాజెక్ట్ కట్టడానికి.. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు చేసిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు చేసిన ఏ ప్రాజెక్ట్‌ను ఆపడానికి వీల్లేదు. జూరాల దగ్గర 70 టీఎంసీల వరద జలాలతో 2013 ప్రతిపాదిత ప్రాజెక్టుల చేపట్టుకోవచ్చని చట్టబద్ధత కల్పించబడింది..” అని వివరించారు.

# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి పవన్ కళ్యాణ్ ఇలవేల్పు

- **కొండగట్టులో రూ.5.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమిపూజ**
- **దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది**
- **పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం**
- **తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులతో సమావేశంలో రాష్ట ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



జయభేరి, కొండగట్టు, జనవరి 3 :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.5.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం నాచుపల్లి శివారులోని బృందావనం రిసార్ట్స్‌లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితోనూ సమావేశం అవుతారు. సమావేశాల తర్వాత పవన్ కల్యాణ్ హైదరాబాద్ తిరుగుప్రయాణం. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని పవన్ కళ్యాణ్ ఇలవేల్పుగా భక్తితో కొలుస్తారు. ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత కొండగట్టు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులతో మాట్లాడినప్పుడు కొండగట్టు క్షేత్రానికి సుదూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులు దృష్టికి వచ్చాయి. దీక్ష విరమణ మండపం, విశ్రాంతి గదులతో కూడిన సత్రం అవసరమని అధికారులు, అర్చకులు కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో వీటి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలు చేశారు. ఇదే అంశాన్ని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడితో చర్చించారు. ఈ క్రమంలో కొండగట్టు అభివృద్ధి పనులకు రూ.35.19 కోట్ల మంజూరుకు టీటీడీ అంగీకారం తెలిపింది. ఈ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపడతారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపం నిర్మించనున్నారు.

**మీ విజయం బలమైన మార్పుకి నాంది కావాలి**

“తెలంగాణ ప్రజలకు కొత్త నాయకత్వం కావాలి. పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం. సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించి.. మీరంతా చాలా పెద్ద అడుగు వేశారు. ఎంత పెద్ద ప్రయాణం అయినా ఒక్క అడుగుతోనే మొదలు పెడతాం. ఈ రోజు మీరు వేసిన అడుగు సరికొత్త మార్పుకు నాంది కావాలని కోరుకుంటున్నాన”ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పోటీ చేసిన సంఖ్యలో 50 శాతం విజయం సాధించడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ మద్దతుదారులుగా విజయం సాధించిన ప్రతి ఒక్కరూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం కొండగట్టు పర్యటనలో భాగంగా ఇటీవల తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన అభ్యర్థులు, బరిలోకి దిగిన అభ్యర్థులతో సమావేశమయ్యారు. పార్టీ నుంచి గెలుపొందిన ప్రతి అభ్యర్థికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. “తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున విజయం సాధించారు. మీరు మొదలుపెట్టిన ప్రయాణం కీలకమైనది. నేను పార్టీ పెట్టడానికి నాలో చైతన్యం నింపింది, నాకు ధైర్యం ఇచ్చింది తెలంగాణ నేల. నాకు తెలంగాణ పోరాట స్ఫూర్తి అంటే చాలా ఇష్టం. నేను ఇక్కడి నుంచి ఏమీ ఆశించడం లేదు. మన దేశం, మన తెలుగు నేలకు జనసేన పార్టీ తరఫున చేయగలిగిన సేవ కలసికట్టుగా చేద్దాం. తెలంగాణలో పుట్టిన పార్టీ మనది. ఇక్కడ ప్రజలకు అండగా నిలుద్దాం.




# ‘ఆపరేషన్ సిందూర్ 2.0’..!

- **ఆపరేషన్ సిందూర్ 2.0’ మార్చినెలలోనే మొదలు కానుందా?**

జయభేరి, జమ్మూకశ్మీర్ :

కశ్మీరంలో మంచు కరిగి.. ఎండాకాలం మొదలవ్వగానే సైన్యం రంగంలోకి దిగి, ఉగ్రవాదుల పీచమణచనుందా?? ఈ దెబ్బతో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదులకు దబిడిదిబిడేనా?? ఈ ప్రశ్నలకు భారత వర్గాల నుంచి ఎలాంటి సమాచారం లేకున్నా.. పీవోకేలో లాంచ్ ప్యాడ్లను ఏర్పాటు చేసుకుని, భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న లష్కరే తాయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు మాత్రం అవుననే సమాధానం ఇస్తున్నాయి. అటు పీవోకేతో పాటు.. ఇటు జమ్మూకశ్మీర్‌లో పాగావేసుకున్న ఉగ్రవాదులు సైతం ఈ సమాచారంతో బెంబేలెత్తుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనల అనంతరం ఉగ్రవాద సంస్థలు ఈ మేరకు సమాచారాన్ని అందిపుచ్చుకున్నాయి. రెండు పేజీల సందేశాన్ని ఉగ్రవాద సంస్థలు పరస్పరం అందిపుచ్చుకుంటున్నాయని, అందులో పాకిస్థాన్ నిఘా సంస్థ హెచ్చరికలను ఉటంకిస్తున్నాయని అత్యంత విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి ఈ పత్రిక ద్వారా ఉగ్రవాదులకు సైన్యం ఆపరేషన్, తదుపరి సన్నాహాల గురించి తెలియజేస్తున్నారు. 33 ఏళ్లుగా పరారీలో ఉన్న జహంగీర్ అనే ఉగ్రవాదితో ఇంటర్వ్యూ కూడా ఇందులో ఉంది. చొరబాట్ల ప్రణాళిక సిద్ధం, రాశారు పరిస్థితికి సమాధానం ఇవ్వకపోతే పరిస్థితి మరింత దిగజారుతుంది ఉగ్రవాద సంస్థలు సందేశం ఇవ్వడానికి ZUV పేరుతో లేఖ పంపుతున్నాయి. ZUV అంటే నా ఆత్మ యొక్క ఉనికి ద్వారా నా జీవితం ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఈ నెట్ వర్క్ తరఫున పలుమార్లు ప్రకటనలు చేసి ఉగ్రవాద గ్రూపులకు పంపారు. ఈ ప్రకటనలలో ఒకటి 9 పేజీలు. దాని చివరి పేజీలో, భారత సైన్యం యొక్క సన్నద్ధత గురించి ప్రస్తావన ఉంది. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుళ్లను ప్రస్తావిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో ఉన్న ఈ లేఖలు డిసెంబరు చివరి వారంలో విడుదలైనట్లు తెలుస్తోంది.

# వటపత్రశాయి అలంకారంలో నారసింహుడు

- అధ్యయనోత్సవాలలో భాగంగా వటపత్రశాయి, వైకుంఠనాథుడి అలంకారంలో దివ్య దర్శనం



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 03:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో వటపత్రశాయి అలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అధ్యయనోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం వటపత్రశాయి,సాయంత్రం వైకుంఠనాథుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం నిత్యారాధనల అనంతరం దివ్య ప్రబంధ పారాయణములను పారాయణికులు నిర్వహించారు. అనంతరం వటపత్రశాయి అలంకారంలో స్వామి వారు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యారాధనల అనంతరం ద్రావిడ ప్రబంధ సేవా కాలము పౌరాణిక స్వాములతో నిర్వహించారు. అనంతరం వైకుంఠనాథుడిగా అలంకరించి దేవదేవుడిని ఆలయ పురవీధుల్లో ఊరేగించారు.



### వటపత్రశాయి అలంకార విశిష్టత..

అధ్యయనోత్సవాలలో భాగంగా స్వామి వారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వటపత్రము అనగా మర్రి ఆకు అని, సృష్టికి పూర్వం భగవానుడు సమస్త ప్రకృతిని, జీవరాశిని తన ఉదరమున పెట్టుకొని ఆ ప్రకృతి జీవరాశికి ఆధారంగా పోషకముగా అవసరమగు శక్తిని తన బ్రొటన వేలుని నోటిలో పెట్టుకుని అందించారని తెలిపారు. తదుపరి సర్వశక్తివంతమైన జీవరాశిని,ప్రకృతిని తాను ఆకుపై పరుండి సృష్టించిన తీరు ఈ వటపత్ర శాయి ప్రత్యేకత అని శ్రీమత్ భాగవతము తెలియజేస్తుందని తెలిపారు.

### వైకుంఠ నాథుడి అలంకారం..

వైకుంంఠనాథుడి అలంకారం అధ్యయనోత్సవాలలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నదని ఆలయ అర్చకులు వివరించారు. ఆళ్వారాది ఆచార్యులు పరమపదనాథుని స్తుతించిన దివ్య ప్రబంధ పాశురముల పఠనములతో భగవత్ ప్రీతికరమైన వేడుకగా నిర్వహింపబడునని తెలిపారు. పరమపదనాథుని దర్శించిన జన్మరాహిత్యము అని పెక్కుదృష్టాంతములు పేర్కొనుచున్నవని,కానీ భక్త పరాధీనుడు అయిన భగవానుడు తన అనంత కళ్యాణ గుణ గణములను భక్త కోటికి అందింప చేయుటకై ఈ ఉత్సవములలో పరమపదనాథుడిగా అలంకరింపబడి కటాక్షిస్తున్నారని తెలిపారు. ఈ వేడకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మామూర్తి, ఆలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావుతో బీఆర్ఎస్ నేతల సమావేశం



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 03:

మాజీ మంత్రి,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావు,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్,యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ నేతలు కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీష్‌రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి,తదితర విషయాలను హరీష్‌రావుకు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా సిద్దంగా ఉండాలని, ఆలేరు నియోజకర్గంలోని రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. యాదగిరిగుట్ట మండలంలోని బీఆర్ఎస్ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీపై మంచి పోరాటం నిర్వహిస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యకు మాజీ మంత్రి హరీష్‌రావు, గొంగిడి సునీతమహేందర్ రెడ్డి,క్యామ మల్లేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మైలార్‌గూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మారెడ్డి కొండల్‌రెడ్డిని మాజీ మంత్రి హరీష్‌రావు సన్మానించారు.

### ఘనంగా కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. యాదగిరిగుట్ట పట్టణంలోని పాదాల దగ్గర బిఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలతో కలిసి కర్రె వెంకటయ్య కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు బాణాసంచాలు పేల్చి కర్రె వెంకటయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీఐ శతజయంతి ఉత్సవాలు

- విజయవంతం చేయాలని యానాల దామోదర్ రెడ్డి, గోద శ్రీరాములు పిలుపు




జయభేరి, యాదగిరిగుట్ట :

భారత కమ్యూనిస్టు పార్టీ యాదగిరిగుట్ట మండల కౌన్సిల్ సమావేశం శనివారం మర్రిగూడెం గ్రామంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాకి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్టీ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు అవుతున్న సందరంగా ఖమ్మం పట్టణంలోని భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, సభను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్దులు కావాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్రానికి పూర్వం పుట్టి దేశ స్వాతంత్రములో పాల్గొని తెలంగాణలో నిజాం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి 4,500 మంది కమ్యూనిస్టులను బలిదానం ఇచ్చి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. భారత దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజల కోసం చరిత్రను వక్రీకరిస్తూ మతం పేరుతో రాజకీయాలు చేస్తోందన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని, గోడ రాతలు, హోర్డింగులు,ముగ్గుల పోటీ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ పేరబోయిన మహేందర్, చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, పేరబోయిన పెంటయ్య,గోరేటి రాములు, పేరబోయిన బంగారి,ఆరె పుష్ప,రైతు సంఘం నాయకులు ధర్మారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కొల్లూరు రాజయ్య, మర్రిగూడెం గ్రామ సర్పంచ్ బోదాసు స్వప్నజగన్, చిన్న కందుకూరు ఉప సర్పంచ్ కాటం శ్రీకాంత్, బోదాసు స్వామి, మీసాల దాసు, మద్దూర్ భాగ్యమ్మ,లక్ష్మి, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్ల చిన్నారిపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారం.. హత్య



జయభేరి, లక్నో, జనవరి 3 :

ఆరేళ్ల చిన్నారిపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేసిన సంఘటన ఉత్తర్ ప్రదేశ్ లోని బులందర్ షహర్ లో చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. చిన్నారి ఇంటి దాబా పై ఆడుకునేందుకు వెళ్లగా వారి ఇంటిపై అద్దెకుండే రాజ్, కశ్యప్ చిన్నారిపై అత్యాచారం చేసి ఆపై దాబాపై నుంచి తోసేశారు.

ఈ ఘటనలో చిన్నారి తీవ్రంగా గాయపడింది. అది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం బాలికను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందుతుల కోసం వెతకగా నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో ఉన్నట్లు తెలిసింది. అక్కడకు వెళ్లిన పోలీసులపై నిందుతులు కాల్పులు జరిపారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో నిందితులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.ఆ తర్వాత నిందుతులను అరెస్ట్ చేసి చికిత్సం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

జయభేరి, దేవరకొండ :

మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1&2 ల ఆధ్వర్యంలో కళాశాలలో ఈరోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి కోటయ్య మాట్లాడుతూ మహిళల చదువు కొరకు మహిళా అభ్యున్నతి కొరకు ఎంతగానో పాటుబడిన మహానుభావురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అక్కడ మీకు కోఆర్డినేటర్ శ్రీ లింగమయ్య కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి లింగారెడ్డి ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ బి మకట్లాల్ డాక్టర్ కె రేణుక తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే జయంతి




జయభేరి, గుడిపల్లి :

సావిత్రి భాయి పూలే జయంతి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపనకు పోరాడుదాం జార్జిరెడ్డి PDSU నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి కళాచారి భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో భీమనల్లి గ్రామం లో పాఠశాలలో సావిత్రి భాయి పూలే చిత్రపటానికి నివాళులు ఆరోపించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రనల్లగొండ జిల్ల అధ్యక్షులు కళాచారి, లు మాట్లాడుతూ భారతావని చరిత్రలో సావిత్రి భాయి పూలే దంపతుల పోరాటం అజరామరం అని అన్నారు. అన్ని వర్గాలకు విద్యా అందించడానికి వారు నాటి ఆధిపత్య సమాజం పై అక్షర యుద్ధం చేసారని తెలిపారు. తనపై భౌతిక, మానసిక దాడికి చేసిన నాటి అగ్ర వర్గాలకు సైతం ఆశ్రయం కల్పించారని, వారి బిడ్డలకు సైతం తన ఆశ్రమం లో వసతి కల్పించి, సపర్యలు చేసి మానవత్వానికి చిరునామా నిలిచారని కొనియాడారు. మహిళల పట్ల పెనవేసుకున్న పురుష ఆధిపత్య భావజాలాన్ని విసర్జించి, మనుషులందరూ సమానమేనే భావాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి నేటి తరం యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక తదితర రంగాలలో తగిన ప్రాధినిద్యం కల్పించడానికి పాలకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సావిత్రి భాయి పూలే దంపతుల పోరాట స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన లక్ష్యంతో పోరు బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్ల నాయకులు, రమేష్, శంకర్, వెంకన్న, దిలీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులు

జయభేరి, దేవరకొండ :

ఆటో డ్రైవర్లకుఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ అంశాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకువస్తామని, అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో డ్రైవర్ల జేఏసీ నేతలను, వేలాది మంది ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడంపై జనీబాబ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను, ఆటో యూనియన్ల నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తోందని ఆయన ఆరోపించారు. వేలాది మంది ఆటో డ్రైవర్లను రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లలో అదుపులోకి తీసుకొని బంధించి ఉంచడం దుర్మార్గమైన చర్యగా ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నిస్తే, నిర్బంధాలు, అరెస్టులతో గొంతు నొక్కుతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో యూనియన్ల నేతలను, ఆటో డ్రైవర్లను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటనను, ఆటో అన్నలు కోరినట్లుగానే ఈరోజే అసెంబ్లీలో ప్రభుత్వం చేయాలని ఆయన కోరారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కొనసాగకుండా ఉండాలంటే, వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో తోటపల్లి నగేష్, ఎండి గౌస్ బాబా, సుదర్శన్, శివ, సూఖ్య నాయక్, ఎర్రచందు తదితరులు ఉన్నారు.

# మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




జయభేరి, దేవరకొండ :

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పెన్షనర్స్ సేవాసదనం నందు శ్రీమతి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మన దేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, 160 సంవత్సరాల క్రితం మహిళల విద్య కొరకు కృషి చేసినారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగనూరు లింగయ్య, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఐజాక్, కార్యనిర్వాహ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు సల్వాది పెద్దులు, మౌలానా లక్ష్మనాచారి, గడ్డం బిక్షమయ్య, కర్ణాటి సత్యనారాయణ మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలే సీఎస్ ఫౌండేషన్ మార్గదర్శకం



జయభేరి, పీ ఏ పల్లి :

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, “స్త్రీ విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. ఆమె చూపిన దారిలో నడవడమే సీఎస్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు. స్త్రీలకు చదువు అనవసరం అన్న ఆలోచనలను ఛేదించి, విద్యను ఒక ఆయుధంగా మార్చిన విప్లవాత్మక వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండటానికి ఆమె చేసిన పోరాటాలే పునాది అని తెలిపారు. సీఎస్ ఫౌండేషన్ ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు విద్యా సహాయం, ఆడపిల్లల ప్రోత్సాహం, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చైర్మన్ వివరించారు. “విద్యతోనే సమాజం మారుతుంది. ప్రతి అమ్మాయి చదవాలి, ఎదగాలి” అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎస్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంఈఓ వెంకటయ్య అంగన్వాడి సూపర్వైజర్ రజిత గ్రామ సర్పంచ్ జిల్లా కృష్ణవేణి ఫౌండేషన్ సభ్యులు బాష్పాక రవి భాస్కర్ మండల ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రామాంజనేయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో వార్డులో దూసుకుపోతున్న అభివృద్ధి పనులు



జయభేరి, డిండి :

డిండి మండలం ఎర్రగుంటపల్లి ఒకటో వార్డులో దూసుకుపోతున్న అభివృద్ధి పనులు మోరి కాలువలు,చెట్ల తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు ముద్దుబిడ్డ ఎర్రగుంటపల్లి గ్రామ సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వావిల్ కోల్ ఉప సర్పంచ్ సురేష్ మాజీ సర్పంచ్ పేట వెంకటయ్య ధర్మారెడ్డి జంతుక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ 100 ఏళ్ల సంబరాలు

- కార్మికులు కర్షకులు రైతులు ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలి రండి
- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన సీపీఐ పార్టీ సర్పంచ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. శ్రీను




**జయభేరి, షాద్ నగర్, జనవరి 03 :**

భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించింది 2025 డిసెంబర్ 26 నాటికి భారత గడ్డపై సిపిఐ పార్టీకి వందేళ్లు అవుతున్నది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది వార్షికోత్సవాలు జరుగుతున్నాయి అందులో భాగంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఇంటికో మనిషి ఊరుకో బండి ఖమ్మం రండి అనే కార్యక్రమాన్ని సిపిఐ చేపట్టింది. శనివారం కొత్తూరు మండలం ఇనుమల్ నర్వ గ్రామంలో జీపు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బుద్ధుల జంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.... వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భారతదేశంలో అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిన పార్టీగా చరిత్ర సృష్టించిన ఎర్రజెండా నాటి రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వాముల ఆగడాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడిన ఎర్రజెండా ప్రజలకు అండగా పోరాడిన పార్టీగా ఘనమైన చరిత్ర గలిగిన సిపిఐ పార్టీని ప్రజలు వందేళ్లుగా భారత నేలపై తెలుగు రాష్ట్రాల నేలపై కాపాడిన ప్రజలకు సిపిఐ కార్యకర్తలకు శ్రేణులకు ఆయన విప్లవ అభినందనలు తెలియజేశారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బాటలు వేసిన పార్టీ సిపిఐ పార్టీ ఆ పోరాటంలో లక్షలాది ఎకరాలను పేదలకు పంచి వేల గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులది ఆ సాయిధ పోరాట ఉద్యమంలో వేలాదిమంది కమ్యూనిస్టులు అమరులై ప్రాణ త్యాగం చేశారని ఆయన కొనియాడారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## మేడ్చల్ సర్కిల్ లో స్పెషల్ డ్రైవ్

**జయభేరి, మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్లో నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కు విశేష స్పందన లభిస్తుంది. ఉదయమే డిప్యూటీ కమిషనర్ సుదంష్ ఆధ్వర్యంలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. రహదారులు ప్రజా ప్రదేశాలలో పేరుక పోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ మాట్లాడుతూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను పడి వేయొద్దని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ విజయలక్ష్మి, రామ్ చందర్, భాస్కర్, జ్ఞానేశ్వర్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**జయభేరి, తుర్కపల్లి, జనవరి 03 :**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గీత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో ఉన్న అసమానతలు, కులవివక్ష, అంటరానితనం మహిళలకు సమాన హక్కులు కావాలని గళమెత్తారని అన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, చదువు అంటే ఏమిటో కూడా తెలియని పరిస్థితిలో ఉద్యమంకు నాయకురాలిగా ఎదిగారని, ఈ దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అణగారిన వర్గాలకు సేవలందించారని అన్నారు. చదువు ద్వారా మాత్రమే మనుషులు నిజమైన స్వేచ్ఛను పొందవచ్చని నిరూపించారని అన్నారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత ,విజయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

**దత్తాయి పల్లి గ్రామంలో...**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను సర్పంచ్ జేరుపోతుల కర్ణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 03 :**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు కోనాపురం, గంధమల్ల, మాదాపురం, చిన్నలక్ష్మాపురం, దత్తాయపల్లి, వాసాలమర్రి ,కొండాపురం, వెంకటాపురం, బిలియా నాయక్ తండ, మల్కాపురం మోతీరాం తండా గ్రామాల్లో శనివారం సర్పంచుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో, గ్రామవీధులన్నీ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సోమల వెంకటేశం ,చాడ కర్ణాకర్ రెడ్డి, బొత్త రాములు, సీత రాజు, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, జేరిపోతుల కర్ణాకర్, దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్, కర్రె మాధవి కరుణాకర్, గుగులోతు మోతిరామ్, ధరావత్ కామీలి, సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కు ఓటర్లు సహకరించాలి



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 03 :**

మండలంలోని ప్రతి గ్రామంలో బిఎల్ఓ ల ద్వారా ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ఎస్ ఐ ఆర్ జరుగుతుందని అందుకు ఓటర్లు సహకరించాలని డిప్యూటీ తహసిల్దార్ కల్పన అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెరిఫికేషన్, బోగస్ ఓట్లు ఉండకూడదని తమ తమ గ్రామాల్లో ఓటర్లందరూ బిఎల్ఓ ల వద్ద ఉన్న ఓటర్ లిస్ట్ లో తమ పేరు వెరిఫికేషన్ చేసినారా లేదా చూడాలని, కుటుంబంలో ఉన్న ఓటర్లను వారి కుటుంబ యజమానితో కల్పినారా లేదా అనే విషయమై తప్పకుండా బిఎల్ఓ ల వద్ద సరిచూసుకోగలరని అన్నారు. గ్రామాల్లో నుండి ఆడపిల్లలు పెళ్లి చేసుకుని అత్తవారింటికి వెళ్లిన వారి పేర్లు కూడా ఇక్కడ ఉన్న తల్లిదండ్రులతో ఓటర్ కార్డు నెంబర్ ద్వారా బిఎల్వోలు కలుపుతారని, వేరే గ్రామం నుండి పెళ్లి అయి మన గ్రామంలోకి వచ్చిన కోడళ్ళు వారి ఓటర్ లిస్ట్ కార్డు వారి తల్లిదండ్రులకు పంపించి వారి తల్లిదండ్రుల వద్ద వారి కుటుంబంలో కల్పవలసి ఉంటుందని అన్నారు. ఇట్టి విషయాలు బిఎల్ఓ ద్వారా తెలుసుకొని ఓటర్లందరూ ఓటర్ లిస్టులో తమ తమ పేర్లను సరిచూసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, బిఎల్ఓ లు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరం

**జయభేరి, షాద్ నగర్, జనవరి 03 :**

రంగారెడ్డి జిల్లా , ఫరూక్ నగర్ మండలం ,లింగారెడ్డి గూడ గోపాలమిత్ర కేంద్రంలో డాక్టర్ జి విజయకుమార్ అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ కే సునీత డాక్టర్ ముక్కంటి రాజ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ యొక్క శిబిరంలో గర్భకోశ వ్యాధులు గల పశువులకు చికిత్స, ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం .సి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ వార్డు మెంబర్లు, మల్లేష్ యాదవ్ పాడి రైతులతోపాటు గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్ , క్యాంపు సమన్వయకర్త చంద్రయ్య, గోపాల మిత్రులైన జి లక్ష్మయ్య జి మహేష్ తోపాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది లక్ష్మీనరసింహ మరియు గ్రామస్తులు వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



**జయభేరి, షాద్ నగర్, జనవరి 03 :**

రంగా రెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదరిగుడా మండల పరిధిలో చెగిరిరెడ్డి ఘనపూర్ గ్రామ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అప్పల రాజు ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల మహిళ హైమావతి ఉపాధ్యాయులను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు ఆకాష్ నాయక్ విద్యార్థులతో సన్మానించారు. వారు మాట్లాడుతూ భారత దేశంలోని అణగారిన, అంటరాని కులాలకు అక్షరాన్ని అందించిన ఘనత సావిత్రి బాయి పూలే గారిది అని అన్నారు. వితంతువులు, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించి సమాజంలోని అసమానతలపై పోరాడిన వీర వనిత అని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అందించడానికి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని, విద్యను అందించడం కోసం పోరాటమే చేయాల్సి వచ్చిందని అన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 03 :**

తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొల్లా సత్యనారాయణ ఆర్వీఎం లక్ష్మక్కపల్లి దవాఖానలో సయాటికా వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ పార్వతి చిన్న నాయక్ లు సత్యనారాయణను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు రమావత్ నరేష్, దూబల నవీన్ రెడ్డి, దూబల కిష్టారెడ్డి, మోత్కుపల్లి రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సభ నడిపించే విధానాన్ని స్పీకర్ మర్చిపోయాడు

- అసెంబ్లీలో స్పీకర్ వైఖరి దారుణం
- తెలంగాణ శాసనసభ రోజురోజుకు విలువలు కోల్పోతోంది
- యూరియా కొరతతో రైతులు పడుతున్న బాధలను పాటించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇంకేమీ పని లేదన్నట్టుగా, రెండు సంవత్సరాలుగా కేవలం ప్రకటనలకే పరిమితమైన మూసీ సుందరీకరణపై చర్చ పెట్టారు
- రైతు సమస్యలపై మాట్లాడాలంటే ఇంత భయమా?
- కనీసం చర్చకు రాకుండా పారిపోతారా?



**జయభేరి, దేవరకొండ :**

నదీ జలాలపై అవగాహన లేని ముఖ్యమంత్రి ఉపన్యాసాలు ఇస్తారా? కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా? రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా? ఒక్క చెరువును బాగు చేసిందా? ఒక్క కాలువను మరమ్మత్తు చేసిందా? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రభుత్వం అయితే, ప్రధాన ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిందేనని తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని స్పష్టం చేశారు. నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.

# ఓం శ్రీ యంగల్ కులదైవమే శరణమయ్యప్ప

- అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితర ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, జనవరి 03 :**

షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమని వైభవంగా ఏర్పాటు చేశారు,గౌరవ శాసనమండలి సభ్యులు నాగరకుంట నవీన్ రెడ్డి. ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి మొదల్లగూడ మాజీ సర్పంచ్ నాగరకుంట ఉమా ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులు హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబసభ్యుల తో పాటు, మధుసూదన్ రెడ్డి,కాట సుదీర్, ఆవుల శ్రీకాంత్, సాయి వరుణ్, స్వాతి గ్రాఫిక్స్ నరేందర్, ఏదేలిశ్రీను, శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస క్రిష్ణయ్య,చింటూ (ప్రతాప్ రెడ్డి), కోటిలింగం స్వామి, ఎలగని వెంకటేష్ గౌడ్ స్వామి, రేణుకుంట్ల రాజేష్ స్వామి, శ్రీను స్వామి, గోలేపు రాఘవేందర్. చరణ్, కీర్తన్ రెడ్డి స్వామి, ప్రణయ్ స్వామి, నరేష్ స్వామి, కార్తీక్ స్వామి, రవి గౌడ్ స్వామి, గడ్డమిది జంగయ్య, పాండు, నగేష్, మేనేజర్ రాజగోపాల్, తదితర అయ్యప్ప భక్తులు, స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడులు కట్టడం జరిగింది. శ్రీ పందల రాజ కుమారుని దర్శనానికి ప్రయాణించేలా శ్రీశ్రీశ్రీ గిరీష్ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యములో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాములు విజయ్ స్వామి,రాజేష్ స్వామి, అరుణ్ స్వామి, శ్రీకాంత్ స్వామి,బాబు స్వామి,తదితరులు శబరిమలకు ప్రయాణమయ్యారు.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు ఎం.వి.కృష్ణ



**జయభేరి, మేడ్చల్ :**

ఆర్.టి.సి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఫోరం (తెలంగాణ) అధ్యక్షుడు ఎం.వి కృష్ణ ఆధ్వర్యంలో మల్కాజిగిరి లోక్ సభ సభ్యుడు ఈటెల రాజేందర్ ని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమంతో పాటు అభివృద్ధిలో ఆర్.టి.సి ఉద్యోగుల సేవలను గుర్తించి హయ్యర్ పెన్షన్ల విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. అలాగే శాఖ పరమైన ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. నాగేశ్వరరావు, సభ్యుడు రావి కృష్ణా రెడ్డి,విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

- స్త్రీల విద్యాభివృద్ధికోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి
- స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట కార్యదర్శి పుట్ట లక్ష్మణ్
- ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఘనంగా సావిత్రి భాయి ఫూలే 195 వ జయంతి వేడుకలు.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం.




జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి ఫూలే 195వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్త్రీ పురుషులు కుల మతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలని అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి భాయి పూలే. నేటి సమాజంలో సావిత్రి భాయి ప్రాముఖ్యత చాల గొప్పది. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నంగావ్లో సావిత్రి భాయి జన్మించారు. 1847 నాటికి భర్తతో కలిసి బాలికల కోసం పుణేలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపడటం కొందరికి నచ్చక పోవడంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పాల్పడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళువిసరడం, అసభ్య పదజాలం వాడటం వంటివి చేసారు. అయిన కూడా ఎక్కడ భయపడకుండా తాను అనుకున్న పనిని చేయడానికి ఎంతో సాహసం చేసారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధికోసం పని చేసారు. 1852 లో మహిళా సేవా మండల్ పేరుతో మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్షత అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ పిల్లలే అని భావించారు. 1874లో ఒక వితంతువు బిడ్డని పూలే దంపతులు దత్త పుత్రుడిగా స్వీకరించారు.ఆ బిడ్డకు యశ్వంత్ అని పేరు పెట్టి పెద్దవాడిని చేసి డాక్టరు చేసారు. 1873 లో "సత్య శోధక్ సమాజ్ మహిళా విభాగం" పేరుతో కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. తన భర్తతో పాటు తాను అనేక అవమానాలు, కష్టాలు అవమానాలు ఎదుర్కొన్నారు.తన వ్యక్తిగత జీవితాన్ని బాలికల చదువు కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం త్యాగం చేసారు. అనాథ స్త్రీలకు, పిల్లలకు, శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసారు.1890లో భర్త జ్యోతి రావు పూలే మరణిస్తే తానే అంత్యక్రియలు చేసారు.

1896, 97 సంవత్సరంలో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసేసాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు జోలె పట్టి కరువు ప్రాంతాలకు విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకినటువంటి పేదలకు దగ్గరుండి సేవలు అందించారు. వారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు.వేల మందికి భోజనాలు పెట్టారు.1897 మర్చి 10 న ఒక పిల్లవాడికి సేవ చెస్తూ ఉండగా ఆమెకి ఆ వ్యాధి సోకి మరణించడం జరిగింది. సావిత్రి భాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, త్యాగం, సేవ, నిబద్ధత, కలిగిన మహిళ ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారల వెలుగొందుతూనే ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చిన్న, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్ ,క్రిష్ణ, సాయి, రాజు, శృతి, జ్యోతి, ప్రమీల, సుజాత, వెంకట్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రోత్సాహంగా నిలుస్తాయి

జయభేరి, మేడిపల్లి :



GHMC పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి ప్రాంతంలో గల MKBR కన్వెన్షన్ హాల్ నందు పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి ఆధ్వర్యంలో V4 Events వారు నిర్వహించిన Festiv Season-2 Lifestyle & Fashions కార్యక్రమం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, షాపింగ్‌ను ఒకే వేదికపై అందిస్తూ ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు స్థానిక వ్యాపారాలకు, మహిళలకు ప్రోత్సాహంగా నిలుస్తాయని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. వివిధ రకాల ఫ్యాషన్ స్టాల్స్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు, హ్యాండ్‌మేడ్ ఐటమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని జనవరి 3, 4 రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని షాపింగ్ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, సామల సందీప్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, బాలరాజు, యాసరం శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, సతీష్ గౌడ్, జగన్ రెడ్డి, వరికల్ శ్రీనివాస్, మల్లం వెంకటేష్ గౌడ్, కిరణ్ నాయక్, బత్తుల కిరణ్, పాశం నరేందర్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు గుర్తిస్తే ఇండ్ల కోసం ఇస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జయభేరి, హైదరాబాద్ :



రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇప్పటికే ఒక విడత ఇండ్లు మంజూరు చేశామని, మరో మూడు విడతలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వంలాగ ఎన్నికలప్పుడే ఇండ్ల గురించి హామీలు ఇవ్వకుండా తాము చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. పేదవాని ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలల కాలంలో ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. శనివారం శాసనసభలో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఇప్పటికే తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇండ్లలో సుమారు 3లక్షల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, సుమారు 52వేల ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వచ్చే వర్షాకాలంలోగా తొలివిడత మంజూరైన ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరో మూడువిడతలుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసి, ఆర్థిక సాయం అందించని ఇండ్లకు తమ ప్రభుత్వం 204 కోట్ల రూపాయిలను విడుదల చేసిందని, రాష్ట్రంలోని 133 కాలనీల్లో 36వేల ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని, మౌళిక సదుపాయాలకు నోచుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి సూచనల మేరకు 744 కోట్ల రూపాయిలతో పౌర సదుపాయాలు కల్పించామని తెలిపారు. కొన్ని 2 బిహెచ్‌కే ఇండ్లను నిర్మించి ఎవరికీ కేటాయించలేదని, అసంపూర్తి ఇండ్ల కోసం 455 కోట్ల రూపాయిలు మంజూరు చేశామని వీటిని కూడా అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలోని పెద్దమనిషి హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలో కూడా తామే ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు. 2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి అర్హులకు పార్టీప్రమేయం లేకుండా మంజూరు చేస్తామని అసంపూర్తి ఇండ్ల పూర్తి కోసం నిధుల మంజూరుకు ఇప్పటికే క్యాబినెట్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందని, అర్బన్ పాలసీ మేరకు త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.

2014లో రాష్ట్రంలో 3లక్షల రూపాయిల ఖర్చు కాగల ఇండ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసి నిధులు విడుదల చేయలేదని. అదేవిధంగా సుమారు 12 వేల ఇండ్లను పునాదుల స్థాయిలోనే వదిలేసినందున వీటిపై నిర్ణయం తీసుకోవాల్సిఉందని తెలిపారు. ఈ పథకం కింద లబ్దిదారులకు అప్పటివరకు జరిగిన చెల్లింపులు మినహా మిగిలిన మొత్తాన్ని ఇస్తామని, అర్హులను గుర్తించి నిజమైన పేదలకు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన 2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన, ప్రజాప్రతినిధుల సూచనల అమలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో గృహనిర్మాణానికి స్థలాలను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇండ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 వారీగా గుర్తిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మందిని గుర్తించామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో సిద్ధంగా లభ్యమయ్యే స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేస్తామని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 400, 600 చదరపు అడుగుల పరిమితికి మించి ఇండ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపు ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాల పెండింగ్ సమస్యను కూడా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఒడుదుడుకులు ఉన్నాసరే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.




# వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

జయభేరి, శేరిలింగంపల్లి :

శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రభాకర్ గుప్త దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం మాశెట్టి గంగయ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆ వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని.. ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి ప్రభాకర్ గుప్తా, వార్డు మెంబర్ శ్రీకళ, పుల్లా కుమార్ గుప్తా, కె వీరేష్ గుప్తా, నరేష్ గుప్తా, దారం రమేష్ గుప్తా, ఎన్ శ్రీనివాస్ గుప్తా, ఎం సంతోష్ కుమార్ గుప్తా, కే ప్రవీణ్ కుమార్ గుప్తా, కే వెంకటేష్ గుప్తా, పి సుమంత్ కుమార్ గుప్తా, ఎం లక్ష్మణ్ గుప్తా, మరియు ఆర్యవైశ్య సంఘం పాపిరెడ్డి కాలనీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ముందడుగు

- ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నిధుల కేటాయింపు
- సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం



జయభేరి, ములుగు :

ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో ముందుండే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభిమానులు, జర్నలిస్టులు సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం రూ. 35 లక్షల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా శనివారం ఏటూరునాగారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీతక్క గారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పలువురు కొనియాడారు ప్రెస్ క్లబ్ ద్వారా జర్నలిస్టులకు మెరుగైన వసతులు, వృత్తి పరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# సైదాపూర్ ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

జయభేరి, సైదాపూర్ :

వెన్నంపల్లి కాంగ్రెస్ నాయకులు సైదాపూర్ పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్ ఐగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల స్వాతిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. శాలువ కప్పి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సారాబుడ్ల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి పరకాల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మారుపాక తిరుపతి, వెన్నంపల్లి 6 వార్డు సభ్యులు సారాబుడ్ల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి

- కొమ్మిడి మహిపాల్ రెడ్డి



జయభేరి, ఘట్కేసర్ :

ఘట్కేసర్ రెవెన్యూ పరిధిలోని బప్పర్ జోన్లోని సర్వే నం. 238, 240, 241 వద్ద అనుమతి లేని ఇళ్ళ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఘట్కేసర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి GHMC డిప్యూటీ కమిషనర్ శ్రీవాణికి వినతి పత్రం అందజేసి ఈ సమస్యపై దృష్టి పెట్టమని కోరారు. లేఖలో పేర్కొన్నట్లుగా, ఈ నిర్మాణాలు భవన నియమాలు, సంబంధిత చట్టాలను ఉల్లంఘిస్తున్నాయి.ఈ అనుమతి లేని నిర్మాణాలు భవిష్యత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఆటంకం కలిగించవచ్చని, అంతేకాకుండా ప్రజా భద్రతకు హానికరంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. సంబంధిత సర్వే నంబర్లలో జరుగుతున్న ఈ నిర్మాణాలను పరిశీలించి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో అభ్యర్థించారు. ప్రాంతీయులు, భవిష్యత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం స్థానిక అధికారుల సమయోచిత చర్యలను ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాలలో ముగ్గుల పోటీలు



జయభేరి, సైదాపూర్ :

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దనపల్లి సైదాపూర్ వెన్కేపల్లి గ్రామాలలో ముగ్గుల పోటీలు లోమహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాలలో నూతనంగా ఎంపికైన సర్పంచులు ఉపసర్పంచులు పాల్గొనడం జరిగింది



# రెండు అంగన్వాడి సెంటర్లలో నూతన కమిటీ

- ముఖ్య అతిథిగా హాజరైన ఉడిగేవిజయ రాజశేఖర్



జయభేరి, సైదాపూర్ :

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ దుద్దెనపల్లి గ్రామంలో నూతన కార్యవర్గ కమిటీ నియమించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ విజయ మాట్లాడుతూ.. పిల్లలకు పౌష్టిక ఆహారం, పండ్లు, గుడ్లు, మాంసం, చాపలు, పాలకూర తదితర పౌష్టిక ఆహారం పిల్లలకు ఇవ్వాలి, నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. నూతన కమిటీ సభ్యురాలుగా ఎన్నికైన సభ్యులు పర్సన్ ఉడిగే విజయ, అంగన్వాడి టీచర్ యాలం నిర్మల, హై స్కూల్ హెడ్మాస్టర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రావుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొమ్ముల రాజు, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ సీఏలు తదితరులు పాల్గొన్నారు.

